




# కరపత్రం

SINCE 2014

శుక్రవారం సెప్టెంబర్ 26 2025 | సంపుటి :0 | సంచిక :338 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## నేడు, రేపు తెలంగాణ జిల్లాలకు భారీ వర్షసూచన



హైదరాబాద్: నేడు, రేపు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలకు భారీ వర్షసూచన ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. నేడు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే: ప్రధాని మోదీ



ఏ దేశమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ ఉత్పత్తిని పెంచడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. రాజస్థాన్‌లోని బాన్స్‌వాడలో పునరుత్పాదక ఇంధనం, మౌలిక సదుపాయాల రంగాల్లో రూ.1.22 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహించారు. కాలుష్యరహిత విద్యుత్ ప్రచారాన్ని భాజపా సర్కారు ప్రజాఉద్యమంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు."2014కు ముందు దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు కరెంటు సదుపాయం లేదు. పేజి 2లో ▶

**ఏ దేశమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ ఉత్పత్తిని పెంచడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు.**

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



2 లో

ఢిల్లీ: హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో తొలి దశ ప్రాజెక్టు



2 లో

## మళ్లీ గులాబి గూటికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

ములుగు: సిర్పూర్ కాగజ్ నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తిరిగి భారత రాష్ట్ర సమితి గూటికి చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలైన కోనప్ప.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారత రాష్ట్ర సమితిలో చేరిన తర్వాత పార్టీకి దూరమయ్యారు. గత కొంతకాలంగా ఆయన కేసీఆర్‌కు అనుకూలంగా ప్రకటనలు చేస్తుండటంతో తిరిగి పార్టీలోకి వస్తారని ప్రచారం జరిగింది. అందరూ ఊహించినట్లుగానే.. ఎర్రవల్లిలో ఇవాళ ఆయన గులాబీ కండువా కప్పుకొన్నారు. కోనప్పతో పాటు ఆయన సోదరుడు కృష్ణ కూడా పార్టీలో చేరారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



## గుడ్ న్యూస్ గ్రూప్ 1 కు ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 27న నియామక పత్రాలు




తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ 1 కు ఎంపికైన అబ్యర్థులకు గుడ్ న్యూ్ చెప్పింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-I పరీక్షల ద్వారా ఎంపికైన అభ్యర్థులకు శనివారం ( సెప్టెంబర్ 27) నియామక పత్రాలు అందజేయనున్నారు. ఆరోజు సాయంత్రం శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారు. అందుకోసం 26 సాయంత్రం లోపు సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయాలని టీజీపీఎస్సీకి ప్రభుత్వం ఆదేశించింది. గ్రూప్ 1 కు ఎంపికైన మొత్తం 562 మంది సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు.

అయితే గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేస్తూ ఇటీవల హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టీజీపీఎస్సీ అప్పీల్ చేసింది. దీనిపై బుధవారం (సెప్టెంబర్ 24) విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. హైకోర్టు ఆదేశాలు అనుకూలంగా రావడంతో టీజీపీఎస్సీ కమిటీ అత్యవసరంగా సమావేశమైంది. గ్రూప్ 1 నియామకాలపైనే గ్రూప్ 2, గ్రూప్ 3 రిక్రూట్మెంట్ ఆధారపడి ఉండటంతో వెంటనే ఫైనల్ లిస్టు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా బుధవారం అర్ధరాత్రి 562 మంది సెలక్షన్ లిస్టును విడుదల చేశారు. మల్టీజోన్ల వారీగా ఏ పోస్టుకు ఎవరు ఎంపికయ్యారనే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టారు. టాప్ టెన్ ర్యాంకర్ల పేర్లనూ కమిషన్ వెల్లడించింది. వీరంతా డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైనట్లు ప్రకటించింది. అయితే, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల నేపథ్యంలో ఈ రిజల్ట్స్ ఫైనల్ జడ్జిమెంట్‌కు లోబడి ఉంటాయని కమిషన్ పేర్కొంది. తప్పుడు సమాచారంతో ఎంపికైన వాళ్లను ఏదశలోనైనా తొలగిస్తామని తెలిపింది.

## కాళేశ్వరం అంశంలో స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: కాళేశ్వరం అంశంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ కు హైకోర్టులో ఊరట లభించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాళేశ్వరం అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను స్మితా సభర్వాల్ హైకోర్టులో సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పేజి 2లో ▶

## తెలంగాణలో మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తులు



2 లో

## సీపీఐ జాతీయ సమితిలో తెలంగాణకు సముచిత స్థానం

హైదరాబాద్: సీపీఐ జాతీయ సమితిలో తెలంగాణకు సముచిత స్థానం దక్కింది. పార్టీ జాతీయ కార్యవర్గంలో మరోసారి కూనంనేని సాంబశివరావు, పశ్య పద్మకు అవకాశం లభించింది. సీపీఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా డాక్టర్ కె.నారాయణ, సభ్యులుగా ఎం.డి.యూసఫ్, జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. చండీగఢ్‌లో జరిగిన సీపీఐ 25వ జాతీయ మహాసభలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

## నాలుగో రోజు నవరాత్రి.. విశేష అలంకరణల్లో అమ్మవారు

తెలుగు రాష్ట్రాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నాలుగో రోజు అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు.



## బంపర్ ఆఫర్..


### ఆర్టీసీ బస్సెక్కండి.. రూ.5.50 లక్షల బహుమతులు గెలుచుకోండి



హైదరాబాద్: ఆర్టీసీ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ బంపర్‌ఆఫర్.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి బహుమతులు ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీ డ్రా నిర్వహించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో రీజియన్ కి ముగ్గురు చొప్పున 33 మందికి రూ.5.50 లక్షల విలువగల బహుమతులను సంస్థ అందజేయనుంది. ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలను సంస్థ ప్రకటించింది. 2లో

## శరన్నవరాత్రుల వేళ..

### విద్యార్థినులే పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా!



గాజియాబాద్: దసరా శరన్నవరాత్రుల వేళ 'మహిళా సాధికారత' దిశగా ఉత్తర్‌ప్రదేశ్ లోని గాజియాబాద్‌లో అధికారులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు తాత్కాలికంగా ఒక రోజు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నేర నియంత్రణ, మహిళల భద్రతకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పేజి 2లో ▶

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం సెప్టెంబర్ 26 2025

## మతమేదైనా జాతీయతే ప్రధానం

1963 భారత గణతంత్ర దినోత్సవాల్లో కవాతు వందనంలో పాల్గొనటానికి అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రత్యేకంగా ఆహ్వానించిన ఒక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. చరిత్ర తెలియని ఇప్పటి తరానికి ఇది వింతగా అనిపించవచ్చు. కానీ, నెహ్రూ అలా చేయటానికి గల ఒక బలమైన కారణం%-% 1962 నాటి చైనా దురాక్రమణ వల్ల జరిగిన యుద్ధంలో గాయపడిన సైనికులకు తక్షణ వైద్యం అందేలా చేయటంలోను, శ్రీనగర్ విమానాశ్రయంలో పేరుకుపోయిన మంచు పెళ్లల్ని తొలగించటంలోను ఆరెస్సెస్ స్వయంసేవకులు చేసిన అసాధారణ సేవ. ఆరు దశాబ్దాల తరువాత 2020%-%2022 కాలంలో కొవిడ్ కారణంగా ఉత్పన్నమైన భయంకర పరిస్థితుల్లో అదే సేవా స్ఫూర్తితో పనిచేసిన స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. దేశంలో ఏ ప్రమాదాలూ, ఉపద్రవాలూ ఎక్కడ సంభవించినా ఎవరూ ఆహ్వానించకుండా తనంత తానుగా రంగంలోకి దిగి సేవలందించటం సంఘ్ ప్రవృత్తి. ఇంతటి సేవా స్ఫూర్తి కలిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి ఈ 2025 విజయదశమి నాటికి వందేళ్లు.

1925లో విజయదశమి శుభదినాన కేవలం ఐదుగురు యువకులతో నాగపూర్‌లో కేశవరావు బలిరాం హెడ్గేవార్ 'రాష్ట్రీయ స్వయం సేవక సంఘా'న్ని స్థాపించారు. కేశవరావు పూర్వీకులు తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాదు జిల్లా బోధన్ దగ్గర కందుకూరు గ్రామానికి చెందినవారు. అక్కడి నుంచి వారు మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతానికి వలస వెళ్లారు. కేశవరావు పేద కుటుంబంలో జన్మించి, కష్టాలు అనుభవిస్తూనే, కలకత్తాలో డాక్టర్ విద్య పూర్తి చేసారు. ఆయన బాల్యం నుంచి దేశభక్తి, జాతీయవాదం, భారతీయ సంస్కృతి, ఇతిహాసాల పట్ల మక్కువ చూపేవారు. ఆంగ్లేయులను మనదేశం నుంచి పారద్రోలాలనే భావనతో రగిలిపోయేవారు. అయితే, స్వాతంత్ర్యం కోసం పోరాటంలో హింసకు తావుండకూడదని విశ్వసించేవారు. కలకత్తా నుంచి నాగపూర్‌కి తిరిగివచ్చి, స్థానిక యువకులను సమావేశపరిచి వారిని స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేలా ప్రోత్సహించారు. వారికి అవసరమైన వ్యాయామశాలలు, అఖాడాలు నిర్వహించారు. కాంగ్రెస్‌లో చేరి బాలగంగాధర తిలక్, మహాత్మగాంధీ, సుభాష్ చంద్రబోస్, డా. ముంజె వంటి నాయకులతో కలిసి పనిచేసి, మహారాష్ట్రలో యువ నాయకుడిగా ఎదిగారు. బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొంటున్న సమయంలోనే ఆయన మనసులో ఒక అంతర్మథనం సాగుతూ ఉండేది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇంతకుముందు లేదా? ఆ స్వాతంత్ర్యాన్ని ఎందుకు కోల్పోయాం? ఎందుకు మన దేశం 700 సంవత్సరాలపాటు బానిసత్వంలో మగ్గింది? ఈ అంతర్మథనం, తర్వాత సుదీర్ఘమైన అధ్యయనం వల్ల ఆయనకు ఒక విషయం స్పష్టమైంది. ఒకప్పుడు ప్రకృతిని ఆరాధించే మన భారతీయతలో ఏకత్వం ఉంది. వర్గం, వర్ణం, భాష, ప్రాంతం, సంప్రదాయం పేరుతో అనైక్యంగా ఉండడం వల్లనే అనేక విదేశీ దండయాత్రల్లో మనం ఓడిపోయాం. తిరిగి దేశానికి పూర్వ వైభవ స్థితిని తేవాలన్న దృఢమైన, అచంచలమైన సంకల్పం ఆయనలో కలిగింది. దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం సర్వస్వాన్ని అర్పించి సేవ చేసే యువకుల బృందమే భారతదేశానికి పూర్వ వైభవ స్థితిని తీసుకురాగలదని ఆయన విశ్వసించారు. మన ప్రాచీన ఋషులు, మునులు, సంతులు, తత్త్వవేత్తలు బోధించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఆ హిందుత్వం, భారతీయత మూర్తీభవించిన సంఘటిత సమాజాన్ని నిర్మించడానికై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించారు.

శిల్పి ఒక రాయిని చెక్కి శిల్పం చేసినట్టుగా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతి భారతీయునిలో అంతర్లీనంగా ఉన్న ఉన్న శక్తిని జాగృతం చేసి, ఆ వ్యక్తిని క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయతతో నింపటానికి తన శాఖల ద్వారా ప్రయత్నిస్తున్నది. అలాంటి శాఖల విస్తరణే సంఘ్ కార్యం. సంఘ్ ఏనాడూ మతంతో ముడిపడిలేదు. మతమేదైనా జాతీయతే ప్రధానంగా భావించింది. "ఇది నా మాతృభూమి. నా మాతృభూమి కోసం సర్వస్వాన్ని త్యాగం చేస్తాను. అవసరమైతే ప్రాణ త్యాగమైనా చేస్తాను" అన్న సంకల్పం ఉంటే చాలు. అందుకే సంఘ్ ప్రార్థన 'నమస్తే సదా వత్సలే మాతృభూమి' అంటూ మొదలవుతుంది. సంఘ్ స్వయం సేవకులను నిర్మాణం చేస్తుంది. స్వయం సేవకులు తమ బాధ్యతగా సమాజంలో ఉన్నటువంటి అన్ని క్షేత్రాలలో సంఘ్ భావజాలాన్ని, సంఘ్ సిద్ధాంతాన్ని అమలుపరిచేలా బాధ్యతలు తీసుకుంటారు. ఆలా దేశం గర్వించదగిన నాయకుల్ని తయారు చేసింది సంఘ్. అటల్ బిహారీ వాజపేయి, ఎల్.కె. అద్వానీ, భైరన్‌సింగ్ షెకావత్, నానాజీ దేశముఖ్, మురళీమనోహర్ జోషి, బంగారు లక్ష్మణ్, రామనాథ్ కోవింద్, వెంకయ్యనాయుడు, నరేంద్ర మోదీ, రాజనాథ్ సింగ్, నితిన్ గడ్కరీ లాంటి వేలాదిమందిని రాజకీయ క్షేత్రంలోకి పంపింది. వీరేగాక సమాజానికి కనపడని అనేకమందిని, కార్మిక, ధార్మిక, విద్యార్థి, కిసాన్, ఆదివాసీ, సేవా, సామాజిక సమరసతా రంగాల్లోకి పంపింది. ఇంకా వివిధ వృత్తి రంగాలలో కృషి చేసేందుకు ప్రముఖ నాయకులను ఆయా రంగాలకు సంఘ్ కేటాయించింది. 1940లో కేశవరావు బలిరాం హెడ్గేవార్ పరమపదించిన తరువాత మాధవ్ సదాశివ గోల్వాల్కర్ (గురూజీ) సర్ సంఘ్ ద్వితీయ చాలక్‌గా 1940 నుంచి 1973 వరకు దాదాపు 33 సంవత్సరాల పాటు నిరంతర తపోదీక్షతో దేశమంతటా పర్యటిస్తూ పనిచేసారు. అప్పటివరకు కేవలం మహారాష్ట్ర ప్రాంతానికే పరిమితమైన సంఘాన్ని అఖిల భారతీయ స్థాయిలో విస్తృతపరిచారు. దేశవ్యాప్తంగా సంఘ్ శాఖలను, ప్రచారక్ (సన్యాసిగా) వ్యవస్థను ఉద్యమ స్థాయిలో విస్తరించారు. సమాజంలోని అన్ని రంగాలలో సంఘ్ సంస్థలను నిర్మాణం చేసి వాటికీ ప్రచారకులను పంపించారు. గురూజీ 1973లో పరమపదించారు.

గురూజీ తదనంతరం బాల సాహెబ్ దేవరస్‌గా ప్రసిద్ధి చెందిన మధుకర్ దత్తాత్రేయ దేవరస్ 1973 నుంచి సర్ సంఘ్ తృతీయ చాలక్‌గా బాధ్యతలు చేపట్టారు. హిందూ సమాజంలో లోతుగా పేరుకుపోయిన అంటరానితనం, అస్పృశ్యత, దేవాలయ ప్రవేశ నిరాకరణ, కులాంతర వివాహాల వ్యతిరేకత లాంటి సామాజిక రుగ్మతల నివారణకై కృషి చేయాలని, దళిత గిరిజన సమాజానికి సేవ చేసి, వారిని సంఘటితం చేయాలనీ ఆయన పిలుపు ఇచ్చారు. ఈ పిలుపు మేరకు స్వయం సేవకులందరు వేలాదిగా బస్తీల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. సంఘ్ 'సేవా భారతి' పేరుతో విద్య, వైద్య, నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాలు ప్రారంభించింది. ఈనాడు 'సేవ భారతి' దేశవ్యాప్తంగా 373 జిల్లాల్లో 35,560 శాఖలతో సేవలు అందిస్తున్నాయి. ఇప్పుడు 'సామాజిక సమరసత' జాతీయ స్థాయిలో పెద్ద ఉద్యమంగా సాగుతోంది.

1975 అత్యవసర పరిస్థితి సమయంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై నిషేధం విధించింది. ఆమె నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యానికి పట్టిన గ్రహణాన్ని ఎదుర్కోవడానికి సంఘ్ అన్ని రాజకీయ పక్షాలను, నాయకులను ఏకతాటి మీదకు తీసుకువచ్చేందుకు కృషి చేసింది. లోక్ సంఘర్ష్ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ సోషలిస్టు నాయకులైన జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీదేశాయ్ లాంటి మహోన్నత నాయకులతో కలిసి సంఘ్ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టింది. భారతదేశ చరిత్రలో రెండవ స్వాతంత్ర్య సంగ్రామం అనదగినంత ప్రాముఖ్యత కలిగిన ఈ ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో అనేకమంది స్వయం సేవకులు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారు. 1947లో దేశ విభజన సమయంలో లక్షలాదిమంది కాందిశీకుల శిబిరాలను నిర్వహించి, వారికి రక్షణ కల్పించి సంఘ్ అండగా నిలబడింది. 1977లో ఆంధ్రప్రదేశ్‌లోని దివిసీమలో వచ్చిన పెను ఉప్పెనకు ఊళ్ళకు ఊళ్ళే తుడిచి పెట్టుకుపోయిన సందర్భంలో సంఘ్ తన స్వయం సేవకులను వెంటనే రంగంలోకి దించింది. ఆయా సహాయ కార్యక్రమాలకు ఆరెస్సెస్ సైక్లోన్ రిలీఫ్ కమిటీలు ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఉప్పెన ఉధృతికి శవాల దిబ్బలుగా మారిన ఊళ్లల్లో ప్రత్యేకంగా 'శవ సేన' పేరుతో ఒక బృందాన్ని తయారు చేసి మరణించిన వారి అంతిమ సంస్కారాలు నిర్వహించే బాధ్యతను సంఘ్ తీసుకుంది. తుపానుతో తీవ్రంగా నష్టపోయిన మూలపాలెం గ్రామాన్ని విరాళాల సహాయంతో పునర్నిర్మించి, 'దీనదయాళ్‌పురం'గా నామకరణం చేసి, అక్కడున్న అందరికీ పక్కా ఇళ్లు నిర్మించింది. వాటిని అప్పటి కేంద్ర విదేశాంగమంత్రి అటల్ బిహారీ వాజపేయి, ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగానే ప్రముఖ గాంధేయవాది ప్రభాకర్ జీ "ఆరెస్సెస్ అంటే రెడీ ఫర్ సెల్ఫ్‌లెస్ సర్వీస్ " అని కొనియాడారు.

# కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా 18 వేల గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు లేని దుస్థితి. కరెంటు ప్రాముఖ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు. 21వ శతాబ్దంలో వేగంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్న ఏ దేశమైనా.. విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిందే. 'క్లీన్ ఎనర్జీ' ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవే విజయవంతమైన దేశాలుగా నిలుస్తాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'స్వదేశీ' సూత్రాన్ని పాటించాలని ప్రజలకు మరోసారి పిలుపునిచ్చారు.

"కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడీ జరిగేది. పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవి. మా ప్రభుత్వం వీటిని కట్టడి చేసింది. మరోవైపు.. రాజస్థాన్‌లో హస్తం పార్టీ హయాంలో మహిళలపై పెద్దఎత్తున అకృత్యాలు నమోదయ్యాయి. పేపర్ లీకేజీలు జరిగేవి. అవినీతి కారణంగా కేంద్ర పథకాలు సరిగ్గా అమలు కాని పరిస్థితి ఉండేది. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చింది. శాంతిభద్రతలను బలోపేతం చేయడంతోపాటు అభివృద్ధి ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తున్నాం" అని మోదీ

## లద్దాఖ్ ఆందోళనలు.. వాంగ్‌చుక్ ఎన్జీవోకు కేంద్రం షాక్



లద్దాఖ్: రాష్ట్ర హోదా కోసం లద్దాఖ్‌లో చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూమెంట్ ఆఫ్ లద్దాఖ్'కు చెందిన పారిన్ ఫండింగ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. విదేశీ రుణాలకు సంబంధించిన నిబంధనలను పదే పదే ఉల్లంఘించిన కారణంగా చర్యలుతీసుకున్నట్లు తెలిపింది.

లద్దాఖ్‌లో కొంతకాలంగా రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న ఆందోళనలు బుధవారం హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఈ పరిస్థితికి వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని హోంమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. 24 గంటలు తిరగకముందే ఆయనకు చెందిన స్వచ్ఛంద సంస్థపై చర్యలు చేపట్టింది. ఎన్జీవో పనితీరులో తీవ్రమైన ఆర్థిక అక్రమాలు, విదేశీ నిధుల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘన వంటి కారణాలతో లైసెన్స్‌ను రద్దు చేసింది.

లద్దాఖ్ ఆందోళనకు మూలకారణమని హోంమంత్రిత్వ శాఖ తన పేరు ప్రస్తావించడాన్ని వాంగ్‌చుక్ తప్పుబట్టారు. అసలు సమస్యను పక్కనపెట్టిన తనను బలిపశువును చేశారని ఆరోపించారు. ఇది ఎంతమాత్రం తెలివైన నిర్ణయం కాదన్నారు. స్థానిక యువత భావోద్వేగంతో ఉన్నారని పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆరేళ్లుగా ఉన్న నిరుద్యోగ సమస్య, అమలుకాని హామీలే ఆందోళనకు మూలకారణమని చెప్పారు. శాంతిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టకుండా బలిపశువు వ్యూహం అమలు చేయడం సరికాదన్నారు.

## కీలక రాష్ట్రాల ఎన్నికలు.. భాజపా ఇన్‌ఛార్జిల నియామకం

త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరఫున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు.




పశ్చిమ బెంగాల్ కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహోల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

బిహార్ లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.

## రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లు..

### HALతో రక్షణశాఖ ఒప్పందం

వాయుసేనలో కీలక సేవలందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలకనున్న రక్షణ శాఖ.. వీటి స్థానంలో తేజస్ జెట్లను ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రూ.62,370 కోట్లతో 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో రక్షణశాఖ ఒప్పందం చేసుకొంది. ఇందుకోసం ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నెలలోనే ఈ ఒప్పందం పూర్తయ్యింది. మిగ్-21 యుద్ధవిమానాల స్థానంలో ఈ సింగిల్ ఇంజిన్ ఎంకే-1ఏ తేజస్ జెట్‌లను ప్రవేశపెడుతున్నారు. తాజాగా సమీకరిస్తున్న 97 విమానాల్లో.. 68 యుద్ధవిమానాలు, 29 ట్విన్ సీటర్స్ ఉండనున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. ఈ అత్యాధునిక ఫైటర్ జెట్లలో ఉత్తమ్ రాడార్, స్వయం రక్షా కవచ్ వ్యవస్థలతోపాటు కంట్రోల్ యాక్యుయేటర్‌లు ఉంటాయి. వీటిలో 64శాతానికి పైగా దేశీయ కంటెంట్, 67 దేశీయ ఉత్పత్తులు ఉండనున్నాయని రక్షణశాఖ పేర్కొంది.

%వీఱ+%-21: ఎవరీ స్క్వాడ్రన్ లీడర్ ప్రియా శర్మ..?

2027-28 నుంచి వీటి సేకరణ ప్రారంభమవుతుందని, తద్వారా వాయుసేన సామర్థ్యాలు పెరగడంతోపాటు ఆత్మనిర్భర భారత్, భారత రక్షణ సంసిద్ధతలను మరింత పెంపొందిస్తుందని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టు వచ్చే ఆరేళ్లలో ఏడాదికి 11,750 ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపాయి. అయితే, హెచ్‌ఏఎల్‌తో ఇది రెండో ఒప్పందం కాగా.. రూ.48వేల కోట్లతో 83 తేజస్ యుద్ధవిమానాల సమీకరణకు రక్షణ శాఖ 2021 ఫిబ్రవరిలో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు.

"భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది.

కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో తొలి దశ ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు రానుంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్‌అండ్‌టీ సీఎండీ మధ్య అంగీకారం కుదిరింది. మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఎల్‌అండ్‌టీకి ఉన్న రూ.13వేల కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు సంసిద్ధత తెలిపినట్టు సమాచారం. ఎల్‌అండ్‌టీకి రూ.2,100 కోట్లు నగదు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఆ సంస్థ వైదొలగనుంది. హైదరాబాద్ మెట్రో 69 కి.మీ.మొదటిదశని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.22 వేల కోట్లతో నిర్మించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించనున్నారు. రెండేళ్ల కాలానికి (2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు) అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది.

కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుము రూ.3 లక్షలుగా నిర్ధరించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయనివారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. దుకాణాల కేటాయింపులో గౌడ్ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ తప్పనిసరి చేశారు.

## బంపర్ ఆఫర్..

### ఆర్టీసీ బస్సెక్కండి.. రూ.5.50 లక్షల బహుమతులు గెలుచుకోండి

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6వరకు టీజీఎస్‌ఆర్టీసీకి చెందిన హైఎండ్ బస్సులైన సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీతో పాటు అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించిన వారే అర్హులని తెలిపింది. బస్సు ప్రయాణం అనంతరం టికెట్టు వెనకాల పేరు, ఫోన్? నంబర్? రాసి బస్టాండులో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సులో వేయాలని సూచించింది.

అక్టోబరు 6 తర్వాత డ్రాప్ బాక్స్ లను సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా తీస్తారు. అక్టోబర్ 8న ప్రతి రీజియన్? నుంచి ముగ్గురి చొప్పున విజేతలను ప్రకటిస్తారు.

లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు సంస్థ ఘనంగా సన్మానిస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. దసరా లక్కీ డ్రాలో ప్రయాణికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 తో పాటు స్థానిక డిపో మేనేజర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

మరోవైపు దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికుల సౌకర్యార్థం 7754 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని సజ్జనార్? చెప్పారు. ప్రయాణికుల రద్దీనిబట్టి మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.

## శరన్నవరాత్రుల వేళ..

### విద్యార్థినులే పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా!

మొదటిపేజీ తరువాయి

పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అవగాహన కల్పించేందుకు, ఈ రంగంవైపు మహిళలను ప్రోత్సహించేందుకు యూపీ ప్రభుత్వపు 'మిషన్ శక్తి'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారు. వేవ్ సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన నిషికా బిందాల్ అనే విద్యార్థిని మాట్లాడుతూ.. తాను భవిష్యత్తులో పోలీసు అవుతానని చెప్పారు.

# విశ్వంలో ధర్మాన్ని కాపాడే, భగవంతుని శక్తి స్వరూపిణి దుర్గామాత

- బోల్లేని వెంకటేశ్వర్ రావు
- దుర్గామాత సేవలో పరితపిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త బోల్లేని సరోజన-వెంకటేశ్వర్ రావు దంపతులు, కుటుంబ సభ్యులు
- 4వ రోజు కాత్యాయని అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- కనులారా వీక్షించిన భక్తులు



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

విశ్వంలో ధర్మాన్ని, నైతిక క్రమాన్ని కాపాడే శక్తిగా, భగవంతుని శక్తి స్వరూపిణిగా దుర్గమాతని భావిస్తామని ప్రముఖ వ్యాపారవేత్త బోల్లేని వెంకటేశ్వర్ రావు అన్నారు. బతుకమ్మ-దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ సామూహిక దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని బోల్లేని సరోజన-వెంకటేశ్వర్ రావు దంపతులు మరియు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి..మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం తన కుటుంబం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని, అమ్మవారి దయతో..చల్లని దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి..పంటలు బాగా పండి..ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో, సుఖశాంతులతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆ దుర్గామాత అమ్మవారిని వేడుకున్నట్లు బోల్లేని సరోజన-వెంకటేశ్వర్ రావు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోల్లేని సుజాత-రాజ్ కుమార్, బోల్లేని లక్ష్మీ-శ్రీనివాస్ రావు, బోల్లేని లక్ష్మీ-రవి కుమార్ దంపతులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు ధన్యులయ్యారు. కాగా 4వ రోజు శ్రీ సాంబమూర్తి సామూహిక దేవాలయ అర్చకులు భైరవ పట్ల వెంకటేశ్వర శర్మ అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించగా..దుర్గామాత అమ్మవారు కాత్యాయని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమం అనంతరం అమ్మవారి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్ర జట్టు కెప్టెన్ గా చిరంజీవి

**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**



71 వ జాతీయస్థాయి బల్ బ్యాట్మెంటన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జరుగుతున్న ఈ పోటీల్లో రాష్ట్ర జట్టు కెప్టెన్ గా నాగరి చిరంజీవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఈనెల 25 నుండి 29 వరకు తమిళనాడులో జరుగుతున్న బాల్ బ్యాట్మెంటన్ పోటీలో రాష్ట్ర కెప్టెన్ గా ఎన్నుకున్నారన్నారు. ఈ ఎన్నిక కు సహకరించిన చీఫ్ అడ్వైజర్ శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షుడు బంగారి స్వామి, కార్యదర్శులు వి.వి రమణ, రవీందర్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ మెంబర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జాతీయస్థాయి సీనియర్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించానని చిరంజీవి పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గౌడ కులస్తుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ తల్లి దీవెనలతో భూపాలపల్లి నియోజకవర్గం లోని గ్రామాలన్నీ పాడిపంటలతో పచ్చగా ఉండాలని, ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ కృషి చేస్తుందన్నారు. కాగా రంగాపురం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని గౌడ కులస్తులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, నాయకులు కత్తి సంతోష్, రాజు, రమేష్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి

– దీన్ దయాల్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బుర్ర వెంకటేష్ గౌడ్





**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని భాజాపా శ్రేణులు చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రవేశపెట్టిన అంత్యోదయ సిద్ధాంతం అంటే చివరి మనిషి ముందుకు రావడమని, పేదలు, బలహీన వర్గాలు, గ్రామీణ ప్రజలు, కూలీలు, రైతుల్లాంటి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించడం ఆయన కళ అని, నేటి రాజకీయాలకు ఆయన చూపిన దార్శనిక ఆలోచన స్ఫూర్తి అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపాధ్యాయ్ స్ఫూర్తితోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రతిపాదించారని, పేదల కోసం ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, జనధన్, పీఎం%-%ఆవాస్, పీఎం%-%కిసాన్, డిజిటల్ ఇండియా వంటి అనేక పథకాలు అంత్యోదయ ఆలోచనకు ఆచరణ రూపాలన్నారు. ఉపాధ్యాయ్ ఏకాత్మ మానవవాదం మన దేశానికి ప్రత్యేకమైన ఆర్థిక%-%సామాజిక మార్గదర్శక తత్వమని, ఇది కేవలం సిద్ధాంతం కాదు, సమాజానికి సమగ్ర అభివృద్ధి అందించే ఆచరణాత్మక మంత్రమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే మన దేశం నిజమైన అర్థంలో సమగ్ర, సమానతా సమాజంగా రూపుదిద్దు కుంటుందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి మనకు ఒక స్మరణ దినం మాత్రమే కాక, ప్రేరణా దినమని, ఆయన ఆలోచనలను ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి జీవితంలో ఆచరణలో పెట్టడం ద్వారానే దేశం ముందుకు సాగుతుంది" అనివెంకటేష్ గౌడ్ తెలిపారు.

# సీవీ ఆనంద్ కు బజరంగ్ సేన సత్కారం



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో ప్రతినిధి బృందం హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ ఐపిఎస్ ను కలిసి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మతపరమైన ఊరేగింపులను శాంతియుతంగా నిర్వహించినందుకు కమీషనర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలను కాపాడటంలో అవిశ్రాంతం పోలీసులు చేసిన కృషి పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఠాకూర్ వికాస్ సింగ్, మనోజ్ మొగల్గిద్ది, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4.29 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

» ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

» రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సీజేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య తీసుకోండి

– రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీకి న్యాయవాదుల వినతి

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై సిద్ధిపేట పట్టణానికి చెందిన న్యాయవాదులు సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయవాదులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేకు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో న్యాయవాదులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తంగళ్ళపల్లి వెంకటి, గుడిసె సదానందం, కొల్లూరి ధర్మేందర్, సంటి సుజీవన్, పర్లపెల్లి అంజయ్య, నర్మెట రమేష్, రాజ్ కుమార్, శ్రీనివాస్, పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

- అధ్యక్షురాలు పడకండి జ్యోతి వెల్లడి



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఆర్యవైశ్య మహాసభ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను గురువారం హనుమకొండ లోని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంగణంలో అధ్యక్షురాలు పడకండి జ్యోతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. బతుకమ్మ సంబరాలలో మహిళలు బతుమ్మలను పేర్చి ఆటపాటలతో డీజే పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మా,అదనపు కార్యదర్శి నల్లమల్ల సామ్రాజ్య లక్ష్మీ, (రాధ),రాష్ట్ర అధ్యక్షుడు అమరావాది లక్ష్మీ నారాయణ,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోట సురేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన్ రావు,మహిళా ప్రధాన కార్యదర్శి దొడ్డ దేవీ, కోశాధికారి అయిత పద్మజా,ఆర్యవైశ్య మహిళా బంధువులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**కరపత్రం ప్రతినిధి సెప్టెంబర్ 25**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఐఏఎస్ అత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హైదరాబాద్ అశోక్ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

# బీజేపీ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి వరంగల్**
వరంగల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, పూర్వ జనసంఘ్ నేత, తొలి జాతీయ ప్రధాన కార్యదర్శి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జీ జయంతి కార్యక్రమం పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర పార్టీ తరఫున ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ పునాదులు బలపరచిన మహానుభావుడు ఉపాధ్యాయ్. ఆయన జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాలా వెంకటరమణ పూలమాలలు అర్పించారు. తదుపరి మోడీ జన్మదినం సేవా పక్షం లో భాగంగా "తల్లి పేరు మీద ఒక్క మొక్క" కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైరి నాగరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఖాదీ భండార్ ను సందర్శించి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "దేశ




ఉత్పత్తులను వాడి, మేక్ ఇన్ ఇండియా కు మద్దతు ఇవ్వాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకుల రఘునాథ్ రెడ్డి, గడల కుమార్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీకృష్ణ, సేవా పక్షం కో-కన్వీనర్లు కర్నె రవీందర్, కొంతం సంగీత్, గట్టికొప్పుల రాంబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, అల్లి అజయ్, జెట్లింగ్ శివప్రసాద్, కారంపూడి ఉమేష్ నేత, జక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు,జీఏంఏ కన్వీనర్ రజనీకాంత్ లను సన్మానించిన మున్నూరుకాపు ప్రముఖులు

**కరపత్రం ప్రతినిధి సూర్యాపేట**
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ (జీఏంఏ) కన్వీనర్ సంగాని రజనీకాంత్ లను మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.జీఏంఏ ఆధ్వర్యాన అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సమీపాన లీస్ బర్గ్ వద్ద ఆగస్ట్ 30,31వతేదీలలో మహాసభ (కన్వెన్షన్) ఘనంగా జరిగిన విషయం తెలిసిందే.జీఏంఏ అధ్యక్షులు పెద్ది వెంకట్, కన్వీనర్ రజనీకాంత్, పోలీస్ అధికారి సాధుల సారంగపాణి తదితర ప్రముఖుల ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర ఈ మహాసభకు ముఖ్య



అతిథిగా హాజరవ్వడం జరిగింది.దసరా పండుగ సందర్భంగా రజనీకాంత్ అమెరికా నుంచి తన స్వగ్రామం సూర్యాపేట మండలం బాలెంలకు వచ్చారు. రజనీకాంత్ ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర బాలెంలకు విచ్చేసిన సందర్భంగా వారిద్దరిని మున్నూరుకాపు ప్రముఖులు వెల్మినేటి రమేష్,గాలి శ్రీనివాస్,మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,మాజీ సర్పంచ్ రమేష్ నాయుడు,ప్రవాస భారతీయుడు గుమ్మడవల్లి సతీష్,గాలి సాయి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వగ్రామం బాలెంలలో రజనీకాంత్ తన స్వర్గీయ అనంతరాములు పేరిట ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఎంపీ వద్దిరాజు సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, రజనీకాంత్ కోరడంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చేయూతనిస్తానని హామీనిచ్చారు.

# ఉపాధి హామీ పనుల్లో స్కామ్






**కరపత్రం ప్రతినిధి ఆసిఫాబాద్ జిల్లా**
**సెప్టెంబర్ 24**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కానర్ గాం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. కానర్ గాం గ్రామ ప్రజలు సమాచారం హక్కురక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ ఆరోపణలు చేశారు ఫీల్డ్ అసిస్టెంట్ పెద్ద ఎత్తున కాజేసినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు
ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గతం లో మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉపాధి పొందేలా ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో అక్రమాలను వెలికితీసి, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకునే ఆడిట్ వ్యవస్థ ఉన్నప్పటికీ, దీన్ని అవినీతికి చిరునామాగా మార్చేశాడు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధిహామీ పనుల్లో పెద్దఎత్తున అక్రమాలను చోటుచేసుకొని లక్షల రూపాయలు కాజేస్తున్నాడు. ఉపాధిహామీ పనులు చేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్?లో పేరు చేర్చాడు.పనిచేసినట్లుగా మస్టర్ లో పేర్లు మారుస్తూ వచ్చిన పనికి రాని వారి పేర్లు చేర్చారు అని సోషల్ ఆడిట్, పనికి వెళ్ళని వారికి మాస్టర్ వేసి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకోవటం.అలాగే ఈ రోజు జరిగిన గ్రామసభలో పై అవకతవకలకు సంబంధించిన ఆధారాలు బయటపడ్డాయి. అందువల్ల, పై అవకతవకలకు బాధ్యుడైన ఫీల్డ్ అసిస్టెంట్‌పై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నాను

# హనుమకొండ జిల్లా బిజెపి కార్యాలయంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి హనుమకొండ**
హనుమకొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ "దీనదయాళ్ ఉపాధ్యాయ్ సూత్రం అంత్యోదయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఆయన సిద్ధాంతం ఎంతో గొప్పది. ఇంటిగ్రల్ హ్యూమనిజం ఈ దేశానికి అత్యవసరం. ఆయన ఆలోచనలు తప్పకుండా మన తెలంగాణలోనూ ప్రభుత్వం ఏర్పరచే దిశగా నడిపిస్తాయి" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పర్కల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన డా. కాళీ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. విజయ్ చందర్ రెడ్డి, సీనియర్ బీజేపీ నేత రావు అమరేందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకుడు నాను నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాంబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ జయంత్ లాల్ గార్లతో పాటు ఇతర జిల్లా నాయకులు మరియు



కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ వేడుక ద్వారా దీనదయాళ్ ఉపాధ్యాయ్ ఆలోచనలను గుర్తుచేసుకోవడం మాత్రమే కాక, పార్టీ కార్యకర్తల్లో స్ఫూర్తి నింపడం జరిగిందని బీజేపీ నాయకులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకంలో అవకతవకలు లక్షల్లో

**కరపత్రం ప్రతినిధి ఆసిఫాబాద్ జిల్లా**



జిల్లా ఆర్టిఐ జాడి ప్రవీణ్ వాంకిడి మండలంలో కనర్ గాం గ్రామంలో నడుస్తున్న ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి.2024-25 ఫైనాన్సియల్ ఇయర్ ఫీల్డ్ అసిస్టెంట్ మోసపూరితంగా లక్షల్లో రూపాయలు వసూలు చేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. దీనిపై మేము చాలా ఆందోళన చెందుతున్నాం.

**ప్రధాన అవకతవకలు:**
మస్టర్ రోల్స్, హాజరు రికార్డులు చాలా పనులకి లేవు కానీ డబ్బులు డ్రా చేశారు పై అధికారుల సంతకాలు లేకుండా డబ్బులు డ్రా చేశారు.ఎంబీ (మీసుర్మెంట్ బుక్) లేకుండా బిల్లులు పాస్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు.ఒకే కుటుంబంలో డబుల్ జాబ్ కార్డులు ఉన్నాయి. డబుల్ జాబ్ కార్డు ఉన్న ఫ్యామిలీస్ ఒక 40-50 వరకు ఉంటాయి 100 రోజుల పనికి గాను 100కి పైగా మాస్టర్స్ వేశారు
నర్సరీ పనుల్లో మోసాలు జరిగి, డబ్బులు కాజేశారు. నాటిన మొక్కలు 80% వరకు లేనేలేవు.పనుల ఫోటో ఆధారాలు (ఫోటో ప్రూఫ్స్) లేకపోవడం.పనికి వెళ్ళని వారికి మాస్టర్ వేసి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకోవటం.ఫీల్డ్ అసిస్టెంట్ లక్షల్లో రూపాయలు మోసం చేసినట్లు గ్రామస్థుల ఆధారాలు ఉన్నాయి.ఇటీవల జరిగిన సోషల్ ఆడిట్, అలాగే ఈ రోజు జరిగిన గ్రామసభలో పై అవకతవకలకు సంబంధించిన ఆధారాలు బయటపడ్డాయి.అందువల్ల, పై అవకతవకలకు బాధ్యుడైన ఫీల్డ్ అసిస్టెంట్‌పై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని మనవి.

# భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల ఆధ్వర్యంలో భరతనాట్య నృత్య ప్రదర్శన.

- భరత నాట్య నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు
- ఈ నెల 26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు

**కరపత్రం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 25**



భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల భాగంగా బుధవారం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారుల చే నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శన అలరించింది. నటరాజ క్లాసికల్ డాన్స్ ఇన్స్టిట్యూషన్ నాట్యచారిణి లక్ష్మి లిఖిత ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని నృత్యాలతో భక్తులని అలరించారు. 04 ఏళ్ళ వయసు నుండి 08 ఏళ్ళ వయసు కలిగిన చిన్నారుల నృత్యా లకు భక్తులు ముగ్ధులయ్యారు. నృత్యా చేసిన చినర్ల పేర్లు హాసిని, కృతిక, కార్తీక, దీక్ష, తను శ్రీ, వేక్షిత, తనుజ, దీక్షిత, ప్రహాసిని, ఆముక్త మాల్యద నృత్య ప్రదర్శనతో అలరించారు. చిన్నారులను సాల్వత తో భక్తులు మరియు కమిటీ సభ్యులు సత్కరించారు. చిరు బహుమతి అందించారు.

***ఈ నెల 26 న ఆలయ ప్రాంగణం లో ముగ్గుల పోటీలు***
భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ముగ్గులు పోటీ శుక్రవారం ఉదయం 10:30 కు మొదలవుతుందని తెలిపారు. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి స్వగృహం సమీపంలో కలదు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన వారికీ బహుమతులు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ...

- 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ దిశలో ముందు కొనసాగుతుంది.
- ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి....

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 25**




పరమ పూజనీయ డా. కేశవరామ్ బలీరామ్ హెడ్గేవార్ 1925లో మహారాష్ట్రలోని నాగపూర్ లో కేవలం పది మందితో ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్ జి అన్నారు. గురువారం రోజున తిమ్మాపూర్ ఖండ పర్ల పల్లి లో ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925 నుండి 2025 ఏళ్ల ఆర్ఎస్ఎస్ ప్రస్థానం పూర్తిగా దేశసేవకోసమే కొనసాగిందన్నారు. భారతీయ చరిత్ర , సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడానికి , దేశ పరం వైభవ స్థితి కోసం ఆర్ఎస్ఎస్ వందేళ్ల గా పనిచేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రకృతి విపత్తులు. , అనుకోని ప్రమాదాలు సంభవించిన ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేసిన ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్ యే అన్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ దిశలో సంఘం ప్రయాణాన్ని మొదలుపెట్టిందన్నారు. అందులో భాగంగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక సమరత, స్వదేశీ , పౌర నియమాలు / బాధ్యత లు అనే అంశాలతో ముందు కొనసాగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ జి బి పర్లపల్లి శాఖ మేనేజర్ గుగులోతు తిరుపతి మాట్లాడారు. ,ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్ జి, ఆర్ఎస్ఎస్ బాధ్యులు నర్సింగ్ జి, పర్లపల్లి ఉపఖండ ప్రముక్ బుడిగే రమేష్ జి తదితరులు పాల్గొన్నారు